మొజాయిక్ ఎం ఎంచుకొన్న టిఎమ్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



వార్త న్యూస్ యాప్

డౌన్లోడ్ చేసుకోండి

DOWNLOAD



: fb.com/vaartha Digital



Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-09-2025,సోమవారం


# పండుగ సీజన్‌లో ప్రజలకు భారీ ఉపశమనం



.ఈ మార్పుతో చిన్న కార్లపై పన్ను 28 నుంచి 18 కి తగ్గిపోయాయి.

.వినియోగదారులకు గోల్డెన్ ఛాన్స్


.సెప్టెంబర్ 22, 2025 నుంచి దేశవ్యాప్తంగా కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చాయి.

.నిత్యావసరాలు (18% నుంచి 5% కి తగ్గింపు) ,ఎలక్ట్రానిక్స్ (28% నుంచి 18% కి తగ్గింపు)

**న్యూఢిల్లీ, సెప్టెంబర్22:**నవరాత్రి ప్రారంభం రోజునే కేంద్రం ప్రజలకు శుభవార్త అందించింది. వస్తు మరియు సేవల పన్నులో కీలకమైన సవరణలు చేస్తూ జీఎస్టీ 2.0 పేరుతో కొత్త విధానాన్ని సోమవారం నుంచి అమలు చేసింది.దీని ఫలితంగా నిత్యావసరాల నుంచి ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు వందలాది ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి.దీంతో ప్రతి కుటుంబానికి ఆర్థికంగా ఉపశమనం లభించనుంది.కేంద్రం-రాష్ట్రాల జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించిన ఈ సవరణల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.2 లక్షల కోట్ల మేర లాభం చేకూరుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ 22, 2025 నుంచి దేశవ్యాప్తంగా కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చాయి.ఈ మార్పుతో చిన్న కార్లపై పన్ను 28 నుంచి 18 కి తగ్గించబడగా,లపై జీఎస్టీ రేటు 28నుంచి 40 కు పెరిగింది.అయితే లపై ఉన్న సెస్‌ను పూర్తిగా రద్దు చేయడంతో వాటి ధరలు కూడా తగ్గిపోయాయి.ఫలితంగా,ఈ ఫెస్టివ్ సీజన్‌లో కొత్త కార్లు కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు ఇది అపూర్వమైన అవకాశం అవుతుంది.పన్ను తగ్గిన లేదారద్దైన విభాగాలు పన్నుముక్త ఉత్పత్తులు:ప్యాకెట్ పాలు,పన్నీర్,చపాతీలు,పిజ్జా బ్రెడ్,నిత్యావసరాలు (18 నుంచి 5 కి తగ్గింపు)వెన్న,నెయ్యి,డ్రై ఫ్రూట్స్ ,కాఫీ,ఐస్ క్రీమ్ ,జామ్, కెచప్,బిస్కెట్లు,ఎలక్ట్రానిక్స్ (28నుంచి 18 కి తగ్గింపు),టీవీలు,ఫ్రిజ్‌లు,వాషింగ్ మెషీన్లు,ఎయిర్ కండిషనర్లు **వాహనాలు:** చిన్నకార్లు (1200లోపు)-18 350లోపు బైకులు-18ఎలక్ట్రిక్ వాహనాలు-కేవలం 5ఆరోగ్యం,విద్య ఆరోగ్య,జీవిత బీమా ప్రీమియం-పన్నురద్దు అత్యవసర మందులు,వైద్య పరికరాలు-5పన్ను,పెన్సిళ్లు,పుస్తకాలు,మ్యాప్‌లు-పన్ను రద్దు **ఇతర విభాగాలు:**సిమెంట్-28 నుంచి 18 హోటల్ గదులు (7,500 లోపు),ఎకానమీ విమాన టికెట్లు-5 జిమ్‌లు,స్పాలు,సెలూన్ సేవలు-చౌకగా అందుబాటులోకి.ఈ ధరల తగ్గింపులు వినియోగదారులపై నేరుగా ప్రభావం చూపనున్నాయి.పండుగ సీజన్‌లో కొత్త కారు కొనాలని ప్లాన్ చేసుకున్న వారికి ఇది నిజమైన గోల్డెన్ టైమ్".గతంలో ఎప్పుడూ లేని రీతిలో ధరలు తగ్గడంతో,వినియోగదారుల కొనుగోలు శక్తి మరింత పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో, కొత్త జీఎస్టీ విధానం ఆటోమొబైల్ మార్కెట్‌ను మరింత వేడి చేయనుంది.



# ఘనంగా శ్రీ అగ్రసేన్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**హైదరాబాద్,సెప్టెంబర్22:** శ్రీ అగ్రసేన్ మహారాజ్ జయంతి సందర్భంగా.బంజారాహిల్స్ రోడ్ నెం.12 లోని ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎంఎల్ఏ దానం నాగేందర్, తదితరులు పాల్గొన్నారు. వార్త సిఎండి డా.గిరీష్ కుమార్ సంఘీ, అల్కా సంఘీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వార్త ఈడి గౌరవ్ సంఘీ తదితరులు శ్రీ అగ్రసేన్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# హైదరాబాద్ పోలీసు వాహనాల నెంబర్ ప్లేట్లపై మార్పులు



**హైదరాబాద్,సెప్టెంబర్22:** తెలంగాణ రాష్ట్ర సంక్షిప్తనామం నుండిగా మారిననేపథ్యంలో,హైదరాబాద్‌నగర పోలీసు వాహనాల నెంబర్‌ప్లేట్‌లలో మార్పు కార్యక్రమం జోరుగా సాగుతోంది.ఈ పరిణామం ద్వారా నగర వీధుల్లో తిరిగే పోలీసు వాహనాలకు కొత్తరూపు వచ్చనుంది.కొత్త నంబర్ ప్లేట్లతో 134వాహనాలు విధుల్లోకి హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీఆనంద్ సూచనల మేరకు, మొదటిదశలో 134పెట్రోలింగ్ వాహనాలు నంబర్ ప్లేట్లతో తిరిగి విధుల్లోకి ప్రవేశపెట్టబడ్డాయి.ఈ వాహనాలు ప్రధానంగా నేరాల నియంత్రణ,అత్యవసర కాల్స్‌కు స్పందన,శాంతిభద్రతల నిర్వహణకు ఉపయోగపడతాయి.మొత్తం 188 వాహనాలకు నూతనీకరణ-రూ.1.6 కోట్లు వ్యయం సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ ఆధ్వర్యంలో మొత్తం 188 పోలీసు వాహనాలపై మార్పులు చేపడుతున్నారు.పాత నంబర్‌ప్లేట్లను తొలగించడం,డోర్లు,బంపర్లపెయింటింగ్ చేయడం,ఇంజిన్ మరమ్మతులు తదితర పనుల కోసంరూ.1.6కోట్లువ్యయించారు.తదుపరి దశలో ట్రాఫిక్ వాహనాలకి ప్లేట్లు పెట్రోలింగ్ వాహనాల తర్వాత,ట్రాఫిక్ ఏసీపీ,ఇన్‌స్పెక్టర్,పైలట్,ఇంటర్‌సెప్టర్ వాహనాలకూ నంబర్ ప్లేట్లను అమర్చేప్రణాళికపై అధికారులు పని చేస్తున్నారు. ఈ మార్పు నేపథ్యంలో డ్రైవర్లకు వాహనాలను శుభ్రంగా,కండిషన్‌లో ఉంచాలని ఆదేశాలు కూడా ఇచ్చారు.రాష్ట్ర సంక్షిప్త నామ మార్పు వెనుక కారణం.2024 ఫిబ్రవరిలో అధికారంలోకి వచ్చిన తర్వాత,కాంగ్రెస్ ప్రభుత్వం స్థానంలో సంక్షిప్త నామాన్ని అధికారికంగా ప్రకటించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని సమర్థిస్తూ,గత ప్రభుత్వం ఎలాంటి నియమాలు పాటించకుండానే కోడ్‌ను ఎంచుకుందని విమర్శించారు.కేంద్రం నుండి అనుమతి-అన్ని శాఖల్లో అమలు కేంద్ర రోడ్డురవాణాశాఖ కోడ్‌ను అధికారికంగా ప్రకటించడంతో,రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలు,సంస్థలు కొత్తనంబర్ ప్లేట్ల అమలులో భాగస్వామ్యమవుతున్నాయి.ఇది అధికారిక ప్రాసెస్‌ను పూర్తి చేయడంలో ముఖ్యమైన అడుగు.

# జిస్ టి పై విరుచుకుపడ్డ పక్షాలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్22:**దేశవ్యాప్తంగా జీఎస్టీ విధానం మరోసారి చర్చకు దారి తీసింది.ముఖ్యంగా ఆహార పదార్థాలపై పన్నుల విషయంలో కేంద్రం పక్షపాతం చూపుతోందని సోషల్‌మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దక్షిణాదిలో ఎక్కువగా తినే ఇడ్లీ,దోశపిండి పై 5జీ ఎస్టీవిధిస్తుండగా,ఉత్తరాదిలో ప్రాచుర్యం పొందిన చపాతీ,పరోటాలపై మాత్రం పన్నులు తొలగించారని ఆరోపణలు వస్తున్నాయి.దక్షిణాది రాష్ట్రాల్లో కోట్లాది మంది రోజువారీ అల్పాహారంగా ఇడ్లీ,దోశ పిండిని వాడుతుంటారు.ఈ పిండిపై పన్ను విధించడం అన్యాయమని నెటిజన్లు మండి పడుతున్నారు.మరోవైపు,చపాతీ, పరోటాలపై గతంలో ఉన్న పన్నును పూర్తిగా రద్దు చేయడంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.ఈ నిర్ణయం దక్షిణాదివారి ఆహారపు అలవాట్లను లక్ష్యంగా చేసుకుందని విమర్శలు వినిపిస్తున్నాయి.ఉత్తరాది ఆహారంపై జీఎస్టీ లేకపోతే,దక్షిణాది ఆహారంపై ఎందుకు?అంటూ నెటిజన్లుసోషల్ మీడియాలో ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.పన్నుల విధానంలో ఈ విధమైన తేడాలు ప్రజల మధ్య అసమానతలకు దారి తీస్తాయని వారుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
సామాన్యులు,ముఖ్యంగా దక్షిణాది ప్రజలపై అదనపు భారం పడుతోందని వాదన ముందుకు వస్తోంది. ప్రస్తుతం ఈ అంశం సోషల్ మీడియా వేదికల్లో హాట్‌టాపిక్‌గా మారింది.జీఎస్టీ విధానాన్ని సమీక్షించి,సమానత్వం పాటించాలని కేంద్రాన్ని కోరుతూ చర్చలు జోరుగా సాగుతున్నాయి.జీఎస్టీ వసూళ్ల పెరుగుదల,వ్యాపారాల విస్తరణ గత ఎనిమిదేళ్లలో జీఎస్టీ పరిధిలోకి వచ్చిన వ్యాపారాల సంఖ్య 66 లక్షల నుంచి 1.5 కోట్లకు పెరిగిందని గణాంకాలతో వివరించారు.పన్నువిధానం పారదర్శకంగా మారడంతోతయారీదారులు,పంపిణీదారులు కూడా వ్యవస్థలో భాగస్వాములు కావడానికి ముందుకు వచ్చారని అన్నారు.2018లో రూ.7.18 లక్షల కోట్లు ఉన్న జీఎస్టీ వసూళ్లు ప్రస్తుతం రూ.22.08 లక్షల కోట్లకు పెరిగాయని వెల్లడించారు.ఈ పెరుగుదల రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా లాభదాయకమైందని సీతారామన్ తెలిపారు.పన్ను శ్లాబుల మార్పులు,ప్రజలకు ఉపశమనం మునుపటి 12 పన్ను పరిధిలో ఉన్న 99వస్తువులు ఇప్పుడు కేవలం 5కేటగిరీలోకి వచ్చినట్లు సీతారామన్ వెల్లడించారు. దీని వల్ల అనేక నిత్యావసర వస్తువులు మరింత చౌకగా లభిస్తున్నాయని చెప్పారు.ఉత్పత్తి ఖర్చులు తగ్గడంతో మార్కెట్లో ధరల భారమూ తగ్గి, వినియోగదారులకు ప్రత్యక్ష లాభం చేకూరుతోందని ఆమె పేర్కొన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రజల రోజువారీ జీవితంలో జీఎస్టీ (వస్తు,సేవల పన్ను) ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు.ఉదయం తాగే టీ నుంచి రాత్రి భోజనం వరకు జీఎస్టీ సంస్కరణల ఫలితాలు వినియోగదారులకు అందుతున్నాయని ఆమె పేర్కొన్నారు.ఈ మార్పులు సాధారణ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని వివరించారు.



# బంగారం, వెండి ధరలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22:**10 గ్రాములకు1.10 లక్ష దాటిన బంగారం,వెండి ధరకిలోకు1.32 లక్షలు ఈవారం కీలకమైన అమెరికా ద్రవ్యోల్బణ డేటా,అలాగే ఫెడరల్ రిజర్వ్ అధికారుల వ్యాఖ్యల కోసం ఇన్వెస్టర్లు (22/09/25) ఎదురు చూస్తున్న నేపథ్యంలో,బంగారం ధరలు రికార్డు స్థాయిలకు దగ్గరగా కొనసాగుతున్నాయి.రూపాయి బలహీనత,భారతీయ స్టాక్ మార్కెట్లలో మోస్తరు నష్టాలు కూడా బంగారం ధరలను పెంచాయి.బంగారం-వెండి రేట్లు సోమవారం ఉదయం భారత మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధరలు 0.50పెరిగి 10 గ్రాములకు 1,10,402 వద్ద ప్రారంభమయ్యాయి.ఇది గత శుక్రవారం ముగింపు ధర అయిన 1,09,847 కంటే ఎక్కువ.అలాగే శ్రీ వెండి ధరలు 0.63 పెరిగికిలోకు 1,30,658 వద్ద ప్రారంభమయ్యాయి.(గతసెషన్ ముగింపు ధర1,29,838).ఉదయం9:10 గంటల సమయానికి :బంగారం ధరలు 677 పెరిగి,1,10,524 (10 గ్రాములు) వద్ద ట్రేడ్ అయ్యాయి (0.62వృద్ధి).వెండి ధరలు2,371 పెరిగి,1,32,209 (1 కిలో) వద్ద ఉన్నాయి.(1.83వృద్ధి).అంతర్జాతీయ మార్కెట్‌లో పరిస్థితి స్పాట్ గోల్డ్ ధర 0.1పెరిగి 3,688.76/ ఔన్స్ వద్దకు చేరింది.అమెరికా డిసెంబర్ గోల్డ్‌ఫ్యూచర్స్ 0.5పెరిగి3,723.70 /ఔన్స్ వద్దకు చేరాయి.స్పాట్ సిల్వర్ ధర 0.3పెరిగి43.20/ ఔన్స్‌వద్ద కొనసాగుతోంది-ఇది 14 ఏళ్ల గరిష్ట స్థాయికి దగ్గర.సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ జిగర్ త్రివేది >>2

# హెచ్1బీ వీసా ఎఫెక్ట్ తో భారత ఐటీ షేర్లలకు నష్టం




**న్యూఢిల్లీ,సెప్టెంబర్22:**అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే లక్షలాది మంది భారతీయ యువత కలలపై ట్రంప్ ప్రభుత్వం భారీ దెబ్బ కొట్టింది.అమెరికన్లకే అగ్ర ప్రాధాన్యం అనే తన విధానంలో భాగంగా అత్యంత కీలకమైన హెచ్1బీ వీసా ఫీజును అమాంతం పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కొన్ని వేల డాలర్లకే పరిమితమైన ఈ ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు (భారత కరెన్సీలో సుమారు రూ.88 లక్షలు) పెంచుతున్నట్లు ప్రకటించింది.ఈ వార్త వెలువడిన వెంటనే భారత స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి.ముఖ్యంగా,అమెరికా ప్రాజెక్టులపై ఆధారపడిన భారత ఐటీ రంగం భారీ కుదుపునకు లోనైంది.భారత మార్కెట్లు,ఐటీ రంగంపై తీవ్ర ప్రభావం ట్రంప్ ప్రభుత్వ ప్రకటన వెలువడిన గంటల వ్యవధిలోనే దాని ప్రభావం భారత మార్కెట్లపై స్పష్టంగా కనిపించింది. ఈ ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే ఐటీ సూచీ కుప్పకూలింది. దేశంలోని అగ్రగామి ఐటీ కంపెనీలైన టీసీఎస్,ఇన్ఫోసిస్,విప్రో,హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు 5 నుంచి 8 శాతం వరకు పతనమయ్యాయి. దీంతో ఒక్కరోజే లక్షల కోట్ల రూపాయల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది.భారత ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులను అమెరికాకు పంపించడానికి హెచ్1బీ వీసాలపైనే అధికంగా ఆధారపడతాయి.ఇప్పుడు ఫీజులు భారీగా పెరగడంతో కంపెనీల నిర్వహణ వ్యయం గణనీయంగా పెరుగుతుందని,లాభదాయకత పడిపోతుందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.కఠిన నిర్ణయానికి కారణం, భారతీయుల్లో ఆందోళన ఈ కఠిన నిర్ణయం వెనుక తమ ప్రభుత్వ ఉద్దేశాన్ని అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ స్పష్టం చేశారు.విదేశీ ఉద్యోగులను తీసుకువచ్చి, వారికి శిక్షణ ఇచ్చి, ఆ తర్వాత వారితో అమెరికన్ల ఉద్యోగాలను భర్తీ చేయించే పద్ధతికి చరమగీతం పాడతాం. మా దేశ యువతకు అవకాశాలు కల్పించి,వారికే శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకోవాలన్నదే మా లక్ష్యం"అని ఆయన తేల్చిచెప్పారు.ఈ నిర్ణయంతో ఇప్పటికే అమెరికాలో హెచ్1బీ వీసాపై పనిచేస్తున్న >>2

# తండ్రి ఐఫోన్ కొనివ్వలేదనే మనస్తాపంతో .. కుమారుడు ఆత్మహత్య



**విజయవాడ,సెప్టెంబర్22:** ఇక ఈకాలంలో యువతలో ఐఫోన్ పట్ల పిచ్చి పెరుగుతోందీ,దాన్ని పొందడం పెద్దసామాజిక గుర్తింపు,స్టేటస్ లాంటి ఫీల్‌ను ఇస్తుందనేదినిజం.కానీ ఈ ఆశ,కొన్నిసార్లు ప్రమాదకర పరిణామాలకు దారితీస్తోంది.ఇక యూత్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లే.కొందరై అప్పులు చేసి మరీ ఐఫోన్ కొంటుంటే మరి కొందరు.ఇంట్లో వాళ్లను వేధించి,ఇప్పించకపోతే బ్లాక్ చనిపోతామని బ్లాక్ మెయిల్ చేసి మరీ దాన్నిసొంత చేసుకుంటున్నారు.తాజాగా ఇలాంటి ఘటనే విశాఖ జిల్లాలో వెలుగు చూసింది. ఇంట్లో వాళ్లుఐఫోన్ కొనివ్వలేదని ఒకయువకుడు ఏకంగా ప్రాణాలనే తీసుకున్నాడు.ఆత్మహత్య చేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.వివరాల్లోకి వెళ్తే.విశాఖపట్నం జిల్లా పెందుర్తి సుజాతానగర్‌కు చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తికి సాయి మారుతి అనే కుమారుడు ఉన్నాడు.పూర్తి వివరాలు తండ్రి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతూ జీవనం సాగించేవాడు.కొడుకు సాయి హైదరాబాద్‌లో ఉంటూ సినిమా పరిశ్రమలో పనిచేసేవాడు.అయితేసాయి ఇటీవలే ఇంటికి తిరిగి వచ్చాడు.ఇంటి కొచ్చినప్పటి నుంచి సాయి తనకు ఐఫోన్ ఇప్పించాలని తండ్రిని అడగడం స్టార్ట్ చేశాడు.ఈ విషయంపై తండ్రి కొడుకుల మధ్య గొడవలు కూడా జరిగినట్టుతెలుస్తోంది.అయితే ఎంత అడిగినా ఇంట్లోవాళ్లు ఫోన్‌ఇప్పించట్లేదనిమనస్తాపంలో సాయి సంచలన నిర్ణయం తీసుకున్నాడు.తన గదిలోకివెళ్లి రూమ్‌లాక్ చేసుకున్నాడు. >>2



# దొరికినంతకాడికి కొబ్బరి బొండాలను ఎత్తుకెళ్లారు

ఫ్రీగా వస్తే పినాయిల్ అయినా తాగేస్తారనే సామెత వీరికి బాగా సరిపోతుంది. ఓ డీసీఎం లారీ కొబ్బరి బోండాలతో వెళ్తున్నది.హఠాత్తుగా రోడ్డుపై బోల్తాకొట్టింది.ఇంకేం ఉంది.సమీపంలోని ప్రజలు అందినకాడికి సంచులలో బోండాలను ఎత్తుకెళ్లారు.దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.బోల్తాకొట్టి డీసీఎం లారీ ఏలూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న కొబ్బరి బోండాల డీసీఎం వాహనం సూర్యాపేట,రాయిని గూడెంవద్ద బోల్తాకొట్టింది. ఈప్రమాదంలో డ్రైవర్కు గాయాలు అయ్యాయి. ఇంతో అతనినిఆసుపత్రికి తరలించారు.ఇంకేం ఉంది,లారీ వద్ద ఎవరూ లేకపోవడం,వాహనం కిందపడి,బోండాలను పట్టుకెళ్లేందుకు జనం ఎగబడ్డారు.




# అమెరికాకు బిగ్ షాక్ ఇచ్చిన చైనా

**బీజింగ్,సెప్టెంబర్22:** గత శనివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసాలకు లక్ష డాలర్ల (భారతీయ కరెన్సీలో రూ.88లక్షలు)ను చెల్లించాలని నిబంధన విధించడంతో ఒక్కసారిగా ఐటి కంపెనీలు షాక్ గురయ్యాయి. ప్రత్యేకంగా భారతీయులు దీనిపై పెద్ద గందరగోళానికి గురయ్యారు. అయితే కొత్త వారికి మాత్రం ఇది వర్తిస్తుందని ట్రంప్ చెప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.అయినా ట్రంప్ నిర్ణయం భారతీయులకు పెద్ద దెబ్బే అని నిపుణులు చెబుతున్నారు.తాజాగా అమెరికాకు చైనా బిగ్ షాక్ ఇచ్చింది.హెచ్1బి వీసాపై అమెరికా ఆంక్షల నేపథ్యంలో చైనా వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది.విదేశీ నిపుణుల కోసం చైనా కొత్త ప్లాన్ కు శ్రీకారం చుట్టింది.అమెరికా హెచ్1బి వీసా మాదిరిగా కే వీసా విధానాన్ని తీసుకురానుంది.హెచ్1బి వీసా గందరగోళం మధ్య, ప్రపంచ నైపుణ్యాలను ఆకర్షించడానికి అక్టోబం1 నుండి కేవీసా అనేకొత్త వీసా పథకాన్ని ప్రారంభించనటుంది.స్పాన్సర్ షిప్ లేకుండానే వీసా స్థానిక కంపెనీ స్పాన్సర్ షిప్ కుండానే వీసాపొందే అవకాశం ఉంది.అమెరికాలో హెచ్1బి వీసా పొందడానికి ప్రయత్నిస్తున్న చాలామంది భారతీయ నిపుణులు,విద్యార్థులకు ఈ కే వీసా ఒక కొత్త అవకాశంగా మారవచ్చు అని నిపుణులు భావిస్తున్నారు.దీన్ని యుఎస్ హెచ్ 1బి వీసాకు పోటీగా అభివర్ణిస్తున్నారు నిపుణులు. వీసా ఫీజును యుఎస్ లక్ష డాలర్లకు పెంచడం చైనాకు కలిసొచ్చే అవకాశముందని అంచనా >>2

## హెచ్1బీ వీసా ఎఫెక్ట్ తో భారత ఐటీ షేర్లులకు నష్టం




>> భారతీయులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.అయితే,ఈ నిబంధన కేవలం కొత్తగా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుందని,ప్రస్తుత వీసాదారులకు కాదని యూఎస్ ఇమ్మిగ్రేషన్ విభాగం స్పష్టతనిచ్చింది.అయినప్పటికీ,భవిష్యత్తుపై గందరగోళం నెలకొంది.ఏటా జారీ అయ్యే మొత్తం హెచ్1బీ వీసాలలో 70 శాతానికి పైగా భారతీయులే దక్కించుకుంటుండటం గమనార్హం.భారత ప్రభుత్వం స్పందన అమెరికా ఏకపక్ష నిర్ణయంపై భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది.దీనివల్ల ఎన్నోకుటుంబాలు ఆర్థికంగా,మానసికంగా తీవ్రఇబ్బందులకు గురవుతాయని,ఇది మానవతా సంక్షోభానికి దారితీయవచ్చని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన ప్రజా సంబంధాలను,భారత నిపుణులు అమెరికా అభివృద్ధికి అందిస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరింది. భారత ప్రభుత్వం,ఐటీ పరిశ్రమ వర్గాలు ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాయి.

## అమెరికాకు బిగ్ షాక్ ఇచ్చిన చైనా

>> వేస్తున్నారు.ఎవరెవరు హెచ్ 1బికు దరఖాస్తు చేసుకోవచ్చంటే.చైనా లేదా విదేశాలలో ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలు లేదా పరిశోధనా సంస్థల నుంచి ఎస్టీఎం (స్టెమ్) రంగాలలో బ్యాచిలర్ డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ డిగ్రీతో పట్టభద్రులైన వారు ఈ కేవీసాకు దరఖాస్తు చేసుకోవచ్చు.అలాగే అలాంటి సంస్థలో బోధన,పరిశోధనలో నిమగ్నమైన నిపుణులు కూడా ఈవీసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.చైనాలో ప్రభుత్వం ఉన్న 12 సాధారణ వీసా వర్గాలతో పోలిస్తే,కే వీసా చాలా ప్రయోజనాలను అందిస్తుంది.ఎక్కువ రోజుల కాలపరిమితి,ఎక్కువ సార్లు స్వదేశాలకు రాకపోకలు సాగించే వెసులుబాటు,రెన్యూవల్ సదుపాయం వంటి మరిన్ని ఫీచర్లను కేవీసాకు జోడించారు. కాగా అమెరికా హెచ్1బి దరఖాస్తులపై లక్షడాటర్ల వార్షిక రుసుమును భారీగా విధించిందది. భారతీయ ఐటీ కంపెనీలు,టెక్ నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి.

### తండ్రి ఐఫోన్ కొనివ్వలేదనే మనస్తాపంతో .. కుమారుడు ఆత్మహత్య

>> సాయంత్రం అయినా సాయి రూమ్‌లోంచి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన పేరెంట్స్ తలుపు పగలగొట్టి చూశారు.ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించిన కుమారుడిని చూసి షాక్ అయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బంగారం, వెండి ధరలు

>> మాట్లాడుతూ–అమెరికా ద్రవ్యోల్బణ డేటా, ఫెడరల్ రిజర్వ్ వ్యాఖ్యలు,అలాగే జియోపొలిటికల్ టెన్షన్స్ నేపథ్యంలో బంగారంపై సేఫ్‌హేవెన్ డిమాండ్ బలంగా ఉంది. రూపాయి బలహీనత, సెంట్రల్ బ్యాంకుల బంగారం కొనుగోళ్లు,నిగినీ ఇన్‌ఫ్లోలు కూడా బంగారం ధరలను బలపరుస్తున్నాయి"అని అన్నారు.అమెరికా ఫెడ్ పాలసీ ప్రభావం గత వారం అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది.అక్టోబర్,డిసెంబర్ నెలల్లో మరో రెండు రేటు కోతలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు.తక్కువ వడ్డీ రేట్ల వాతావరణంలో బంగారం బాగా పెర్ఫార్మ్ చేస్తుంది.ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం 40 కంటే ఎక్కువ రాబడి ఇచ్చింది.

## ఏపీలో మొదలైన డిజిటల్ శకం బాబు కీలక సమావేశం




**విజయవాడ,సెప్టెంబర్22:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పాలనను సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల చేరువకు తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 751 రకాల పౌర సేవలను అందిస్తున్నామని వెల్లడించారు. ఈ వివరాలు 28వ జాతీయ ఈగవర్నెన్స్ సదస్సులో ప్రసంగిస్తూ ఆయన పేర్కొన్నారు. సదస్సు కేంద్ర ఐటీ, సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో రెండు రోజుల పాటు "సివిల్ సర్వీసెస్–డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్" అనే అంశంతో జరగనుంది.చంద్రబాబు మాట్లాడుతూ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక సాంకేతికతలు ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందించడంలో కీలకమని,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఐటీ, ఈగవర్నెన్స్‌కి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పాలనలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించిన ఈసేవ,మీసేవ,ఈఫైల్స్, ఈకేబినెట్ వంటి విధానాలు ప్రభుత్వ నిర్ణయాలను వేగవంతం చేశాయని ఆయన వివరించారు.అయితే, సైబర్ భద్రతను పక్కన పెట్టకుండా వినియోగించడం అత్యంత అవసరమని ఆయన నొక్కిచెప్పారు.రాష్ట్రంలోని ప్రముఖ సాంకేతిక ప్రాజెక్టులు చంద్రబాబు రాష్ట్రాన్ని టెక్నాలజీ హబ్‌గా మార్చడానికి "క్వాంటం వ్యాలీ"ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటం కంప్యూటింగ్ సేవలను ప్రభుత్వ,విద్యా,వైద్య రంగాల్లో అందుబాటులోకి తీసుకురావచ్చని ఆయన వివరించారు.క్వాంటం కంప్యూటర్ల తయారీ సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి.వైద్య రంగంలో "సంజీవని" ప్రాజెక్టు ప్రారంభమై,బిల్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు.భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు దేశవ్యాప్తంగా అమలు కావడానికి అవకాశముందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పాత్ర మరియు భవిష్యత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు రాబోయే పదేళ్లలో సాంకేతికత కారణంగా సేవలు,ఉద్యోగాలు,ఉత్పత్తి రంగాల్లో వేగవంతమైన మార్పులు రాబోతున్నాయని విశ్లేషించారు.రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమ కేటాయించినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్‌టెక్ పార్కుల ద్వారా ఆంధ్రప్రదేశ్ జాతీయ అభివృద్ధిలో ప్రధాన భాగస్వామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.సదస్సులో డిజిటల్ ఏపీ సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ మరియు రాష్ట్ర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విజయవాడ ఇంద్రకీలాద్రి దసరా 2025 దుర్గమ్మ ఉత్సవాలు నేటి నుంచి



**విజయవాడ,సెప్టెంబర్22:**విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం విజయవాడ ఇంద్రకీలాద్రిలోని దుర్గమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు సోమవారం,సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతాయి.ఈ వేడుకల్లో తెలుగు రాష్ట్రాలపాటీ దేశ విదేశాల నుంచి కనీసం 18 లక్షల మంది భక్తులు రావచ్చని అధికారుల అంచనా.11 రోజుల పాటు అమ్మవారు 11 రూపాల్లో దర్శనమిస్తారు. భక్తులకు సౌకర్యం కల్పించడానికి అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు.ఈ ఏడాది వేడుకల్లో సాంకేతికతను పెద్ద ఎత్తున వినియోగించడం,ప్రత్యేకంగా దసరా2025 యాప్ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా భక్తులు ఆన్‌లైన్ సేవలతో కూడా ఉపకరిస్తారు అని ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ తెలిపారు.సెప్టెంబర్ 29న, మూలా నక్షత్రం సందర్భంగా, దుర్గమ్మను సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల మధ్య దర్శనానికి హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పణ చేయబడతాయి.అమ్మవారు సోమవారం బాలా త్రిపురసుందరీ దేవి రూపంలో దర్శనమివ్వనున్నారు. మొదటి రోజు భక్తులు ఉదయం 9 నుండి రాత్రి 11 గంటల వరకు దర్శనం పొందవచ్చు.రెండోరోజు నుంచి భక్తులు తెల్లవారుజామున4 గంటల నుండి అమ్మవారిని దర్శించవచ్చు.

## తెలంగాణలో 9 రోజులు బతుకమ్మ.. కానీ అక్కడ మాత్రం 7 రోజులే



**హైదరాబాద్,సెప్టెంబర్22:** తెలంగాణ ప్రత్యేక సాంప్రదాయంగా నిలిచిన బతుకమ్మ పండుగ నేటి నుంచి ఘనంగా ప్రారంభమవుతోంది.అశ్వయుజ మాసం శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజులపాటు జరుపుకునే ఈ పండుగలో మహిళలు తమ ఇళ్లలో బతుకమ్మను తయారు చేసి వీధుల్లో ఉంచి నృత్యగీతాలతో ఆడిపాడుతారు.పువ్వులతో అద్భుతంగా అలంకరించిన బతుకమ్మను ప్రతీ రోజు తీరొక్కగా తయారు చేస్తూ అమ్మవారికి నైవేద్యాలు సమర్పించడం ద్వారా భక్తి, సాంప్రదాయాలను సమన్వయం చేస్తారు. ఈ వేడుకలు సామాజిక సౌహార్దానికి,స్త్రీల ఐక్యతకు ప్రతీకగానిలుస్తాయి.వేముల వాడ ప్రత్యేకత–ఏడు రోజుల బతుకమ్మ తెలంగాణలో అన్ని చోట్ల తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలుజరగగా,వేములవాడలోమాత్రం ప్రత్యేకంగా కేవలం ఏడు రోజులపాటు మాత్రమే ఈ సంబరాలు నిర్వహిస్తారు.ఏడో రోజువేపకాయల బతుకమ్మ"ను సద్దుల బతుకమ్మ"గాఘనంగా జరుపు కోవ డం అక్కడి ప్రత్యేకత.ఈ సందర్భంగా మహిళలు తమ పుట్టింటి తో పాటు మెట్టినింటిలో కూడా బతుకమ్మను ఆడుతారు.ఈ ఆనవాయితీ వేములవాడలోనే తరతరాలుగా కొనసాగుతూ వస్తూ స్థానికుల కోసం ప్రత్యేక గౌరవప్రద సంప్రదాయంగా మారింది.దసరా ఉత్సవాలతో కలిపి జరుపుకునే సంబరాలు వేములవాడలో బతుకమ్మ పండుగతో పాటు దసరా సంబరాలు కూడా సమాన ఉత్సాహంతో జరుగుతాయి.స్థానికులు దసరా వేడుకలను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల మాదిరిగానే పూజలు, పండగ వాతావరణంలో జరుపుకుంటారు.అయితే,బతుకమ్మ ప్రత్యేకత వల్ల వేములవాడ దసరా సంబరాలు మరింత వైభవంగా మారుతాయి.ఇక్కడి మహిళలు,యువతులు పాల్గొనే బతుకమ్మ ఆటలు,పాటలు సాంప్రదాయ సౌందర్యాన్ని మాత్రమే కాకుండా,తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయి.

## ప్రభుత్వ కాలేజీల్లో తొలిసారి స్పాట్ అడ్మిషన్లకు అవకాశం



**బొంబాయి,సెప్టెంబర్20:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసింది. ఈ విద్యా సంవత్సరంలో తొలిసారిగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో కూడా స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించారు.దోస్త్ డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) 2025 ద్వారా నాలుగు విడతల్లో సీట్ల కేటాయింపులు పూర్తయ్యాయి. స్పాట్ అడ్మిషన్లకు ముందు వరకు 1,96,451 మంది విద్యార్థులు చేరారు. గతరెండేళ్లుగా ప్రభుత్వ,యూనివర్సిటీకాలేజీల్లో సీట్లు మిగిలిపోతుండటంతో ఈనిర్ణయం తీసుకున్నారు. అయితే, స్పాట్ అడ్మిషన్లలో చేరిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని అధికారులు స్పష్టం చేశారు.ఈ నెల 15,16 తేదీల్లో ప్రభుత్వ,యూనివర్సిటీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించారు.ఆ తర్వాత 18, 19 తేదీల్లో ప్రైవేటు కాలేజీల్లో కూడా స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఇచ్చారు.డిగ్రీ అడ్మిషన్ల గణాంకాలు దోస్త్ పరిధిలో గురుకుల డిగ్రీ కాలేజీలు కాకుండా మొత్తం 830 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వీటిలో 3,77,907 సీట్లు ఉండగా,1,69,012 మంది విద్యార్థులు చేరారు.ఇక 79 గురుకుల డిగ్రీ కాలేజీల్లో 23,614 సీట్లు ఉండగా, 11,257 మంది చేరారు. మొత్తం మీద రాష్ట్రంలోని 967 ప్రభుత్వ,ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ఇప్పటి వరకు 1,96,451 మంది చేరగా,2,41,936 సీట్లు ఇంకా ఖాళీగా ఉన్నాయి.స్పాట్ అడ్మిషన్లలో ఎంతమంది చేరారనే పూర్తి వివరాలు త్వరలో వెల్లడవుతాయి.

## అసెంబ్లీ బహిష్కరణపై జగన్‌పై రఘురామకృష్ణ ఫైర్



**విజయవాడ,సెప్టెంబర్22:**వైసీపీ అధినేత వై.ఎస్.జగన్,పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించిన నేపథ్యంలో అధికారపక్ష నేతల ఆవేదన తీవ్రంగా వ్యక్తమైంది. ప్రతిపక్ష హోదా పొందడం అంటే కొలతలేని రకమైన సౌలభ్యం కాదని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సభకు వరుసగా 60 రోజుల పాటు గైర్హాజరైతే సభ్యత్వం రద్దు అవుతుందనే నిబంధన జగన్‌కు తెలియదా?అని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రశ్నించారు.పశ్చిమగోదావరి జిల్లా పెద అమిరంలో రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ,గతంలో ఎంపీగా,ప్రతిపక్ష నేతగా, ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్‌కు శాసనసభ నిబంధనలు తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉంది" అన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 190(4) ప్రకారం,సభాపతి అనుమతి లేకుండా వరుసగా 60 రోజుల పాటు సమావేశాలకు హాజరుకాని సభ్యుడు అనర్హుడు అవుతాడని ఆయన స్పష్టం చేశారు.ప్రశ్నోత్తరాల సమయంలో వైసీపీ సభ్యులకు ఇదే విషయం అసెంబ్లీ నిబంధనావళిలోని క్లాజ్ 187(2)లో కూడా ఉందని,ఈ రూల్స్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని,వైసీపీ నేతలు వాటిని పరిశీలించాలని సూచించారు. ప్రశ్నోత్తరాల సమయంలో వైసీపీ సభ్యులకు రెండు ప్రశ్నలు కేటాయిస్తున్నా,వారు సభలో ఉండటం లేదని ఆయన తెలిపారు.మరోవైపు ఒంగోలులో హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ,ప్రతిపక్ష హోదాఅనేది చాక్లెట్టో,బిస్కెట్టోకాదు.చిన్నపిల్లా డిలా మారాం చేయగానే ఇవ్వడానికి.అది ప్రజలు ఇవ్వాలి" అని అన్నారు.అధ్యక్షా అని మాట్లాడే భాగ్యాన్ని కోల్పోయారనిజగన్ తీసుకున్న నిర్ణయం వల్ల వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఒక్కసారి కూడా అధ్యక్షా అని మాట్లాడే భాగ్యాన్ని కోల్పోయారని ఆమె విమర్శించారు. గతంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు ఒక్కరే సభ నుంచి బయటకు వెళ్లినా,టీడీపీ ఎమ్మెల్యేలంతా సభలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడారని గుర్తు చేశారు. ప్రస్తుతం జగన్ కేవలం పులివెందుల ఎమ్మెల్యే మాత్రమేనని,ఆ హోదాలోనే సభలో మాట్లాడాలని అనిత స్పష్టం చేశారు.




## తెలంగాణ కొత్త పోలీసు బాస్ ఎవరో?

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు కొత్త బాస్ ఎంపికపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత డీజీపీ జితేందర్ స్థానంలో కొత్త డీజీపీని నియమించనున్నారు.ఈ పదవికి నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. సీనియారిటీ ప్రకారం హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా ముందు వరుసలో ఉన్నప్పటికీ, ఆయన డిసెంబర్‌లో పదవీ విరమణ చేయనుండటం, గతంలో డీజీపీగా పనిచేయడం వంటి కారణాల వల్ల ఆయన పేరును ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదని తెలిసింది.రేసులో కీలక అధికారులు,అంచనాలు సీనియారిటీలో రవి గుప్తా తర్వాత ఉన్న సీవీ ఆనంద్‌కు మూడేళ్ల సర్వీసు ఉండటం ఆయనకు అనుకూలించే అంశం.అయితే,శివధర్ రెడ్డికి ఏడు నెలల సర్వీసు మాత్రమే ఉన్నందున మొదట ఆయనను డీజీపీగా నియమించి,ఆ తర్వాత సీవీ ఆనంద్‌కు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ శివధర్ రెడ్డిని నియమిస్తే,సీవీ ఆనంద్‌కు ఏసీబీ లేదా విజిలెన్స్ బాస్‌గా నియమించే అవకాశాలున్నాయి.ఈ పరిణామాలతో నిఘా విభాగం,సిటీ పోలీస్ కమిషనరేట్లకు కొత్త బాస్‌లను నియమించాల్సి ఉంటుంది.ఈ రెండు పోస్టులకు మహేష్ భగవత్, సజ్జనార్‌లపేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు,మహిళా అధికారిని డీజీపీగా నియమించాలని ప్రభుత్వం భావిస్తే, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్,జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా,సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధిపతి శిఖా గోయల్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయి.కొన్నేళ్లుగా డీజీపీ ఎంపిక చివరి నిమిషంలో జరుగుతుండటం,ఈసారి కూడా సెప్టెంబర్ 30న దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## బీహార్ ఎన్నికలకు కసరత్తు చేస్తున్న ఈసీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20:**బీహార్‌లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది.రాష్ట్ర శాసనసభ గడువు నవంబర్ 22తో ముగియనుండటంతో, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)సమగ్ర ఏర్పాట్లను చేపడుతోంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే ముందు రాష్ట్రంలోని ముఖ్య అంశాలను సమీక్షించేందుకు ఇప్పటికే అధికారులు వ్యూహరచన మొదలుపెట్టారు.రాష్ట్రంలో కీలకమైన ఛఠ్ పూజ పండుగ తర్వాత ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని భావిస్తున్న ఈసీ,నవంబర్ 5 నుంచి 15వ తేదీ మధ్య మూడు దశల్లో పోలింగ్ నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు వచ్చే వారం కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బీహార్‌లో పర్యటించనున్నారు.ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది.ఆయన పర్యటన ముగిసిన తర్వాత, అక్టోబర్ మొదటి వారంలో ఎన్నికల పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. బీహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. ఈలోగా ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది.మరోవైపు, ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ తీవ్ర వివాదాస్పదంగా మారింది.నిది నిది జాబితా నుంచి ఏకంగా 65 లక్షల మంది ఓటర్లను తొలగించడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈసీ చర్యను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, సెప్టెంబర్ 30న ప్రకటించే తుది ఓటర్ల జాబితా చట్టవిరుద్ధంగా ఉందని తేలితే మొత్తం జాబితాను రద్దు చేస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది.ఎన్డీయే కూటమి విజయం సాధించి కాగా, 2020లో కూడా బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లోనే జరిగాయి. మొత్తం 243 స్థానాలకు జరిగిన ఆ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి విజయం సాధించి అధికారాన్ని నిలబెట్టుకోగా, ఆర్జేడీ నేతృత్వంలోని కూటమి ప్రతిపక్షానికే పరిమితమైంది.

## మోడీకి చంద్రబాబు అభినందనలు

**విజయవాడ,సెప్టెంబర్22:**దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన నెక్స్ట్ జెన్ జీఎస్టీ సంస్కరణలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసలు కురిపించారు.ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగం గౌరవనీయమైనదని,జీఎస్టీ బచత్ ఉత్సవ్‌ను ప్రారంభించడాన్ని ఆనందకర పరిణామంగా అభివర్ణించారు.ఈ సంస్కరణలతో ప్రజల ప్రయోజనాలు దృష్టిలోఉంచుకుని పన్నువ్యవస్థను సరళతరంచేయడం,పేద, మధ్యతరగతి మరియు రైతులకు తక్షణ లబ్ధిచేకూర్చడమే ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.కొత్త పన్ను శ్లాబ్‌లు–అన్నివర్గాలకూ జీఎస్టీ శ్లాబ్‌లను కేవలం 5 మరియు 18 శాతాలకు పరిమితం చేయడం వల్ల అన్నివర్గాల ప్రజలకు లాభం కలుగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల్లో 99శాతం పరిధిలో ఉండటం పేదలకు,మధ్యతరగతి ప్రజలకు నేరుగా ఆర్థిక ఉపశమనం కలిగిస్తుందని అన్నారు.వ్యాపారాల అభివృద్ధికి,పెట్టుబడుల ఆకర్షణకు ఇది అనుకూలమని ఆయన వివరించారు.నాగరిక్ దేవో భవ"అనే ప్రధాని మంత్రం ప్రజల పట్ల గౌరవ భావనను పెంచుతుందని, అలాగే "గర్వ్ సే కహో,యే స్వదేశీ హై"అనే నినాదం జాతీయతాస్ఫూర్తిని పెంపొందిస్తుందని చంద్రబాబు అభిప్రాయప డ్డారు.ఆత్మనిర్భర్ భారత్ దిశగా పిలుపుప్రధాని మోదీ సూచించిన ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు.స్వర్ణాంధ్ర సాధనకోసం ఈ సంస్కరణలు కీలకంగా ఉపయోగపడతాయని అన్నారు. తక్కువ ధరలు, సరళమైన పన్ను విధానం ప్రజలకు నేరుగా లాభదాయకమని,ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా జాతీయతా భావం పెంపొందించాలన్నారు.దసరా పండుగను ప్రజలు రెట్టింపు ఉత్సాహంతో జరుపుకుంటారని విశ్వాసం వ్యక్తం.



## టోల్ ప్లాజాల వద్ద రద్దీ

**హైదరాబాద్,సెప్టెంబర్22:** దసరా సెలవులు ప్రారంభం కావడంతో దేశవ్యాప్తంగా రహదారులపై వాహనాల రద్దీ గణనీయంగా పెరిగింది.పాఠశాలలు,కాలేజీలు,ఆఫీసులు సెలవులు ప్రకటించడంతో ప్రజలు తమ సొంత ఊర్లకు,పర్యాటక ప్రదేశాలకు బయలు దేరుతు న్నారు.ముఖ్యంగా జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద వాహనాల క్యూలు కిలోమీటర్ల మేర ఏర్పడుతున్నాయి.దీని కారణంగా ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఆలస్యమవుతూ,సమయ నష్టం అధికమవు తో ంది.టోల్ ప్లాజా వద్ద మినిమం వెయిటింగ్ టైం రూల్‌చాలామందికి తెలియని ఒక ముఖ్యమైన నిబంధన టోల్ ప్లాజాల వద్ద అమలులో ఉంది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా సర్క్యులర్ ప్రకారం,ఒక్కో వాహనం టోల్ బూత్‌వద్ద 10సెకండ్లకు మించి ఆగాల్సిన అవస రం లేదు.అంతేకాకుండా,టోల్ ప్లాజావద్ద క్యూలైన్ 100 మీటర్లకు మించి ఉంటే,ఆ సమయంలో ఉన్న వాహనాలకు టోల్ ఫీజు లేకుండానే వెళ్లిపోవడానికి అనుమతిఉంది.అంటే ,టోల్ సిబ్బంది ముందున్న వాహనాలను టోల్ చెల్లించకుండానే వదిలివేయాలి.ఈ రూల్ ద్వారా ప్రయాణికుల సమయం ఆదాకావడమే కాకుండా రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది.ప్రజల్లో అవగాహన అవసరం ఈ నిబంధన ఉన్నప్పటికీ, ఎక్కువ మంది వాహనదారులకు ఇది తెలియకపోవడం వల్ల గంటల తరబడి టోల్ ప్లాజాల వద్ద క్యూలలో వేచి ఉంటున్నారు.దీంతో ప్రయాణ సమయం పెరగడం, ఇంధన వ్యయం అధికం కావడం,ప్రయాణికులు అసౌకర్యంఎదుర్కోవడం జరుగుతోంది.అధికారులు ఇకపై వాహనదారులు ఈరూల్ గురించి తెలుసుకొని,టోల్ వద్ద అక్కర్లేకుండా సమయం వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రాబో యే రోజుల్లో పండుగల కారణంగా రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున,ఈ రూల్‌ను వాహనదారులు పాటిస్తేవారికి సౌలభ్యం కలగడవేకాకుండా రోడ్లపైరద్దీ కూడా తగ్గుతుంది.

### ఏడుపాయల ఘనంగా ప్రారంభం అయిన శరన్నవరాత్రి ఉత్సవాలు

అమ్మ వారి పల్లకి సేవ లో ఏ మ్మెల్యే మంజీర ప్రవాహాతో తెరుచుకొని ఆలయం మెదక్: తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరొంది న ఏడుపాయల వనదుర్గా దేవిఆలయంలోసోమ వారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.గత కొన్ని రోజులుగా మంజీరా ఉద్భృత ప్రవాహంతో ప్రధాన ఆలయం మూసివేయడం జరిగింది.కానీ రాజగోపురం లో అమ్మవారి ఉస్తావా విగ్రహానికి పూజలు నిర్వహి స్తున్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏడు మాదిరిగానే గోకుల్ షెడ్ లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అమ్మ వారి పల్లకి సేవలో పాల్గొన్నారు.



# ఐసీసీ ఛైర్మన్ జై షాకు మంత్రి లోకేశ్ బర్త్‌డే విషెస్




**విజయవాడ,సెప్టెంబర్22:** అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) చైర్మన్ జై షా ఈరోజు (సెప్టెంబర్22) తనపుట్టిన రోజును జరుపుకుంటున్నారు.ఆయన క్రికెట్ పరిపాలనలో చూపిస్తున్న దూరదృష్టి, సమర్థత, కొత్త ఆవిష్కరణలకు కట్టుబాటు కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానుల అభిమానం పొందుతు న్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జై షాను నా సోదరుడు అని సంబోధిస్తూ ఆయన నాయకత్వ పటిమను, క్రికెట్‌లో చేపట్టిన సంస్కరణలను లోకేశ్ ప్రత్యేకంగా కొనియాడారు.జై షా ఆధ్వర్యంలో క్రికెట్ ఆట సరికొత్త శిఖరాలకు చేరిందని ప్రశంసించారు.జై షా నాయకత్వంలో తీసుకున్న కీలక నిర్ణయాలను లోకేశ్ తన సందేశంలో గుర్తుచేశారు.విజయవంతంగా ప్రారంభించడం ముఖ్యంగా మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా వేతనాలు అమలు చేయడం,మహిళల ప్రీమియర్‌లీగ్ (డబ్ల్యూపీఎల్) ను విజయవంతంగా ప్రారంభించడం వంటివి చరిత్రాత్మకమని పేర్కొన్నారు. వీటితో పాటు క్రీడాకారుల వేతనాలు, పెన్షన్లను బలోపేతం చేయడం,రికార్డు స్థాయిలో మీడియా హక్కులను సాధించడం ద్వారా ఆట అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డారని అన్నారు.మీరు క్రికెట్‌కు, భారతదేశానికి మరెన్నో సంవత్సరాలు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని నారా లోకేశ్ తెలిపారు.జై షా దార్శనికతతో క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లు, ప్రతి క్రీడాకారుడు, ప్రతీ అభిమాని ఉన్నత స్థాయికి చేరాలని లోకేశ్ ఆకాంక్షించారు.ఆయన దృఢమైననాయకత్వాన్ని తాను ఎంతగానో ఆరాధిస్తానని పేర్కొన్నారు.



## తొలి బంతికే సిక్స్ కొట్టడం మరిచిపోలేము: అభిషేక్ శర్మ తల్లి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22:** ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా జరిగిన సూపర్4 మ్యాచ్‌లో భారత్,పాకిస్తాన్ జట్లు ఎదుర్కొన్న సందర్భం క్రికెట్‌అభిమానుల కోసం నిజంగా ఉత్కంఠభరితంగా ఉంది.ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఓపెనర్ అభిషేక్‌శర్మ తనబ్యాటింగ్ తో అభిమానులను,ప్రత్యేకంగా తన కుటుంబాన్ని కట్టిపడేసాడు.సూపర్ 4 మ్యాచ్ లో అభిషేక్ శర్మ విధ్వంసకర ఇన్నింగ్స్‌ను ఆస్వాదించామని బ్యాటర్ తల్లి మంజు శర్మ పేర్కొన్నారు.తొలి బంతినే అభిషేక్‌సిక్స్‌గా మలచడం మరిచిపోలేమని అన్నారు.ఈ మ్యాచ్ లో అభి సెంచరీ చేస్తాడని భావించానని ఆమె తెలిపారు.దుబాయ్‌లో ప్రత్యక్షంగా మ్యాచ్ వీక్షించిన మంజు శర్మ,అభిషేక్ సోదరి కోమలి శర్మ అనంతరం మీడియాతో మాట్లాడారు.అభి సెంచరీచే జార్చుకోవడం కాస్త నిరాశ కలిగించిందని మంజు శర్మ చెప్పారు.పాకిస్థాన్ పై అభిషేక్‌ఇన్నింగ్స్ అయితే, ఈ టోర్నమెంట్‌లో అభి సెంచరీ చేస్తాడని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.అభిమానుల మద్దతు ఇలాగే కొనసాగితే దేశం కోసం అభిషేక్ మరిన్ని అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడతాడని చెప్పారు. అభిషేక్‌శర్మ తండ్రి కోమల్ శర్మ మాట్లాడుతూ. భారత్,పాకిస్థాన్ జట్లు తలపడిన ప్రతీ మ్యాచ్ చూడాలని తాను అనుకుంటానని చెప్పారు.పాకిస్థాన్ పై అభిషేక్ ఇన్నింగ్స్ చూశాక చాలా సంతోషంగా ఉందనిఅన్నారు.అభి అద్భుతమైన టాలెంట్ కలిగిన ప్లేయర్ అని,అతడికి ఆకాశమే హద్దని చెప్పారు.ఈ టోర్నీలో అభి సెంచరీ చూడాలని ఎదురుచూస్తున్నట్లుకోమల్‌తెలిపారు.

## రైల్వే ప్రయాణీకులకు శుభవార్త




**న్యూఢిల్లీ,సెప్టెంబర్22:**నవరాత్రి,దసరా,దీపావళి పండుగల నేపథ్యంలో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైళ్లు, రైల్వేస్టేషన్లు, ప్లాట్ఫార్మ్, కంపార్ట్మెంట్స్‌లో విక్రయించే రైల్ నీర్ వాటర్ బాటిల్ ధరను తగిస్తూ ఆదేశాలు జారీచేసింది. ఇప్పటివరకూ రైల్ నీరు వాటల్ ధర లీటర్ రూ.15కు విక్రయిస్తుండగా ఆధరను రూ.14కు తగ్గించింది.అలాగే 500 ఎంఎల్ హాఫ్ లీటర్ బాటిల్ ధరను కూడా తగ్గించింది.హాఫ్ లీటర్ వాటర్ బాటిల్ ధర రూ.1 తగ్గించింది.గతంలో రూ.ఉన్న హాఫ్ లీటర్ వాటర్ బాటిల్ ధర ఇప్పుడు కేవలం రూ.9లకే లభించనుంది.తగ్గించిన ఈధరలు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. రైల్వేశాఖ నిర్ణయంపై దీంతో ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఓజీ ట్రైలర్ మాస్ జాతర 100పక్కా




**టాలీవుడ్,సెప్టెంబర్22:**పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన లేటెస్ట్ సినిమా ఓజీ (వీబి) ఈ దసరా సీజన్‌లో మోస్ట్ అవైటెడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రానుంది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా సెప్టెంబర్ 25న విజయదశమి కానుకగా విడుదల కానుంది.ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్,టీజర్స్,సాంగ్స్ అభిమానులను ఉర్రూతలూగించాయి. తాజాగా మేకర్స్ ఓజీ ట్రైలర్ను రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో పవన్ కల్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్, స్టైల్,స్వాగ్ పర్ఫెక్ట్‌గా కనిపిస్తుంది.అలాగే తమన్ సంగీతం, బీజీఎం సినిమాకు అదనపు ఎమోషన్ అందిస్తున్నాయి.సినిమా కాస్ట్‌లో హీరోయిన్‌గా ప్రియాంక అరుళ్ మోహన్, విలన్‌గా ఇమ్రాన్ హాష్మీ కనిపిస్తారు. ఇతర ముఖ్య పాత్రల్లో శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, జగపతి బాబు, ప్రకాశ్ రాజ్, శుభలేక సుధాకర్, రావు రమేష్, హరీశ్ ఉత్తమన్, అభిమన్యు సింగ్, వెన్నెల కిశోర్, వెంకట్ తదితరులు కనిపిస్తారు. డీజీ టిల్లు బ్యూటీ నేహా శెట్టి ఒక స్పెషల్ సాంగ్‌లో సందడి చేయనుంది. నిర్మాతగా డీవీవీ దానయ్య, డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సినిమా రూపొందించింది.సినిమా ప్రమోషన్లలో భాగంగా సెప్టెంబర్ 21 సాయంత్రం హైదరాబాద్ లితీ స్టేడియంలో గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్‌లో తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారు. మెగాస్టార్ చిరంజీవి హాజరు కానుందా అనే ఉత్కంఠ ఉంది, కానీ ఆయన ప్రస్తుతం షూటింగ్‌లో బిజీగా ఉన్నారని సమాచారం.వీబి ట్రైలర్ రిలీజ్ తర్వాత పవన్ కల్యాణ్ అభిమానుల్లో క్రేజ్ మరింత పెరిగింది.పవన్ లుక్,స్టైల్,యాక్షన్ సీక్వెన్స్, మరియు తమన్ సంగీతం ట్రైలర్‌లో ఆకట్టుకున్నాయి.సెప్టెంబర్ 25న సినిమా రిలీజ్ అయిన తర్వాత బాక్సాఫీస్‌లో వీబి భారీ షేక్ ఇవ్వనుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఈ దసరా సీజన్‌లో వీబి సినిమా మోస్ట్ అవైటెడ్ పవర్‌స్టార్ మూవీగా నిలుస్తుందని భావిస్తున్నారు.

# పాక్‌పై భారత్ గెలుపు



**దుబాయ్,సెప్టెంబర్22:**ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా అదిరిపోయే జోరును కొనసాగిస్తోంది. వరుస విజయాలతో ముందుకు దూసుకెళ్తూ ప్రతీ మ్యాచ్‌లో ప్రత్యర్థులపై తన ఆధిపత్యాన్ని చాటుకుంటోంది. ఇప్పటికే మూడు మ్యాచ్‌ల్లో ఘన విజయం సాధించిన భారత జట్టు, ఆదివారం జరిగిన సూపర్-4 పోరులో మరోసారి అద్భుతంగా రాణించింది.ప్రధాన ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 6 వికెట్ల తేడాతో గెలిచి నాలుగో విజయాన్ని అందుకుంది.ఈ ఫలితంతో భారత జట్టు ఫైనల్ దిశగా మరింత బలంగా అడుగులు వేస్తోంది.సూపర్-4లో ఈ హై వోల్టేజ్ మ్యాచ్ పై అభిమానులంతా కన్నేసి ఉన్నారు. ఇరుజట్ల మధ్య రసవత్తర పోటీ ఉంటుందని అంచనాలు వ్యక్తమయ్యాయి.అయితే మ్యాచ్ ప్రారంభం నుంచే భారత్ బౌలర్లు, బ్యాటర్లు సమష్టిగా రాణించారు. మొదట పాకిస్థాన్‌ను తక్కువ స్కోరుకు పరిమితం చేయడంలో బౌలింగ్ విభాగం కీలక పాత్ర పోషించగా,తర్వాత బ్యాటింగ్‌లో యువ ఆటగాడు అభిషేక్ శర్మ చెలరేగి జట్టు విజయాన్ని ఖాయం చేశాడు.టీమిండియా ఫీల్డర్లు నాలుగు క్యాచ్‌లు వదిలేయడం ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. సహిబ్జాద ఫర్హాన్(45బంతుల్లో 5ఫోర్లు,3 సిక్స్‌లతో58) హాఫ్ సెంచరీతో రాణించగా.ఫహీమ్ అష్రఫ్(8 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 20 నాటౌట్) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో శివమ్ దూబే(2/33) రెండు వికెట్లు తీయగా.హార్దిక్‌పాండ్యా,కుల్దీప్‌యాదవ్ చెరొక వికెట్‌పడగొట్టారు.టీమిండియా ఫీల్డర్లు నాలుగు క్యాచ్‌లు వదిలేయడం పాకిస్థాన్‌కు కలిసొచ్చింది. లేకుంటే ఆ జట్టు తక్కువ స్కోర్‌కే పరిమితమయ్యేది.అనంతరం భారత్ 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 174 పరుగులు చేసి 7 బంతులు మిగిలి ఉండగానే గెలుపొందింది. అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీకి తోడుగా..శుభ్‌మన్ గిల్(28 బంతుల్లో 8 ఫోర్లతో 47),తిలక్ వర్మ(19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30 నాటౌట్) మెరుపులు మెరిపించారు.గిల్ సైతం బౌండరీలతో చెలరేగడంతో పాకిస్థాన్ బౌలర్లలో హారిస్ రౌఫ్(2/26) రెండు వికెట్లు తీయగా.. అబ్రర్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్ చెరో వికెట్ తీసారు.172 పరుగుల లక్ష్య ఛేదనలో టీమిండియా తమ ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించింది. మరోసారి అభిషేక్ శర్మ ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా తరలించాడు. షాహిన్ అఫ్రిది, అబ్రర్ అహ్మద్, సైమ్ అయుబ్‌లతో పాటు హారిస్ రౌఫ్‌లను అభిషేక్ శర్మ చితక్కొట్టాడు. అతనికి పోటీగా శుభ్‌మన్ గిల్ కూడా చెలరేగడంతో పవర్ ప్లేలో భారత్ వికెట్ నష్టపోకుండా 69 పరుగులు చేసింది.అనంతరం మరింత దూకుడుగా ఆడిన అభిషేక్ శర్మ 24 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.గిల్ సైతం బౌండరీలతో చెలరేగడంతో 8.4ఓవర్లలోనే భారత్100 పరుగులమార్కుఅందుకుంది.హాఫ్ సెంచరీకి చేరువైన శుభ్‌మన్ గిల్‌ను ఫహీమ్ అష్రఫ్ క్లీన్ బౌల్డ్ చేశాడు.దాంతో తొలి వికెట్‌కు నమోదైన 105 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.హారిస్ రౌఫ్ క్లీన్ బౌల్డ్ చేయగా క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్(0) భారీ షాట్ ఆడబోయి వెనుదిరగ్గా.వరుస బౌండరీలతో చెలరేగిన అభిషేక్ శర్మను అబ్రర్ అహ్మద్ పెవిలియన్ చేర్చాడు.బ్యాటింగ్‌కు వచ్చిన సంజూ తడబడ్డాడు. అతన్ని హారిస్ రౌఫ్ క్లీన్ బౌల్డ్ చేయగా.హార్దిక్ పాండ్యాతో కలిసి తిలక్ వర్మ భారీ షాట్లతో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.ఈ విజయానంతరం భారత ఆటగాళ్లు నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిపోయారు. మరోసారి పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు.

# కాంతారచాప్టర్1 ట్రైలర్ విడుదల




**కోలీవుడ్,సెప్టెంబర్22:**2022లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాంతారఖి సినిమాకు కొనసాగింపుగా వస్తున్న కాంతార చాప్టర్ 1పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ఉత్కంఠను మరింత పెంచుతూ, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ ప్రీక్వెల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ విడుదలైన తర్వాత, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.ట్రైలర్ లో ప్రధానాంశాలు తాజాగా విడుదలైన ఈ ట్రైలర్‌లో పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. ఈ సన్నివేశాలు ప్రేక్షకులకు థియేటర్లలో ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తాయని చెప్పవచ్చు. రుక్మిణి వసంత్ మహారాణి పాత్రలో చాలా అందంగా కనిపించారు.రిషబ్ శెట్టి నటన, దర్శకత్వ ప్రతిభ మరోసారి కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం విజువల్స్ పరంగా మరో స్థాయిలో ఉండబోతోందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది.అలాగే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది.సినిమా విశేషాలు 2022లో వచ్చిన కాంతార కథకు ముందు ఏం జరిగిందనే అంశంతో ఈ ప్రీక్వెల్‌ను రిషబ్‌శెట్టి స్వీయదర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.కాంతార సాధించిన అపూర్వ విజయం నేపథ్యంలో,ఇప్పుడు చాప్టర్ 1 పై కూడా అదేస్థాయిలో అంచనాలు నెలకొన్నాయి.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ ట్రైలర్‌ను విడుదల చేశారు.

# అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించుకున్న మంచు మనోజ్



**టాలీవుడ్,సెప్టెంబర్22:** టాలీవుడ్‌లో మళ్లీ వెలుగులోకి వచ్చిన హీరో మంచుమనోజ్ ఇటీవలతన కెరీర్‌లో ఒకపెద్ద మైలురాయిని సాధించారు.యంగ్‌హీరో తేజసజ్జా ప్రధాన పాత్రలో,కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన సినిమాలో విలన్‌గా నటించిన మనోజ్‌తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను పూర్తిగా మాయ చేసేశారు. సినిమా విడుదలైన వెంటనే ఆయన ప్రదర్శనపై అభిమానులు,సినిమా విమర్శకులు,ప్రశంసల వర్షంకురిపించారు.బాక్సాఫీస్‌వద్ద కూడా సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు సాధించి ఈ ఏడాది టాలీవుడ్‌లో బిగ్గెస్ట్ హిట్స్‌లో ఒకటిగా నిలిచింది. ఈ ఆనందాన్ని తనకుటుంబంతో పాటు ఫ్యాన్స్‌తో షేర్ చేసుకున్న మనోజ్ అభిమానులసమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నాడు. మిరాయ్‌సక్సెస్ మూడ్‌లో ఉన్న మంచు మనోజ్ తన జీవితంలోని ప్రత్యేక క్షణాలని పంచుకున్నారు.అయోధ్యలోని రామ మందిరాన్నిదర్శించారు తాజాగా ఆయన అయోధ్యలోని రామ మందిరాన్నిదర్శించారు.అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసిన ఆయన.అయోధ్యలోని రామ మందిరంలో ప్రతి అడుగు రామ్‌లల్లా ఆధ్యాత్మిక కాంతితో,దివ్యసాన్నిధ్యంతో నిండిపోయింది.మన అందరి ఆనందం, ఆరోగ్యం, విజయం కోసం ఆయన్ని ప్రార్థించా అని రాసుకొచ్చారు.చాలాకాలం తర్వాత ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇచ్చిన మనోజ్‌కి మిరాయ్ సక్సెస్ బూస్టప్ ఇచ్చిందనే చెప్పాలి. ఈ క్రేజ్‌తో ఆయనకు మరిన్ని అవకాశాలు రానున్నట్లు తెలుస్తోంద.చిరంజీవి,బాబీ కాంబినేషన్లో తెరకెక్కే చిత్రంలో మనోజ్‌ని విలన్ పాత్ర కోసం పరిశీలిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి.అదే నిజమైతే మనోజ్ పంట పండినట్లేనని చెప్పాలి.

# హైదరాబాద్‌లో దంచికొడుతున్న వాన



**దుబాయ్,సెప్టెంబర్20:**హైదరాబాద్‌లో భారీ వర్షం.ఈ ప్రాంతాల్లో వాన దంచికొడుతోంది హైదరాబాద్ నగరాన్ని మరోసారి కుప్పకూలిన వర్షాలు కమ్మేసాయి.పంజాగుట్ట,అమీర్‌పేట్,జూబ్లీహిల్స్,బంజారాహిల్స్,ఫిలింనగర్ వంటి నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో తూకమైన వర్షం పడుతూ ప్రజలకు, వాహనదారులకు కష్టాలను సృష్టించింది.అటు సికింద్రాబాద్,బేగంపేట్, కుత్బుల్లాపూర్, సుచిత్ర వంటి పరిధులలో జోరు వాన కొనసాగుతోంది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట ప్రాంతంలో కూడా వర్షం తీవ్రంగా కురుస్తోంది.వాహనదారులు రోడ్లలో జాగ్రత్తగా నడవాల్సి ఉంది.అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ హైదరాబాద్ వాతావరణ శాఖ ఇప్పటికే ప్రజలను హెచ్చరిస్తూ,వర్షానికి సంబంధించిన సూచనలు అందించింది.ఈ మేరకు హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు అవసరమైతే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఇప్పటి వరకు వర్షంతో నగరంలో కొన్ని ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి, అయితే వాతావరణ పరిస్థితులు మారవచ్చునని అధికారులు గుర్తించారు. ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని, ముఖ్యంగా వాహనాలతో ప్రయాణించే వారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు కోరారు.

# తిరుమల పరకామణి ఘటనపై సిట్ విచారణ



**విజయవాడ,సెప్టెంబర్22:** తిరుమల పరకామణి చోరీ వ్యవహారాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ చోరీపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణకు ఆదేశిస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.పరకామణి దొంగను అరెస్ట్ చేయకుండా గతంలో కేవలం నోటీసులు ఇచ్చి పంపించేశారని ఆయన ఆరోపించారు.ఈ వ్యవహారంలో వాస్తవాలు బయటకు రావాలని, దేవుడిని కూడా వదలని దొంగలు తప్పించుకోలేరని లోకేశ్ హెచ్చరించారు.రవికుమార్ చోరీ,లోక్ అదాలత్ వివాదం 2023 ఏప్రిల్ 29న పెద్ద జీయర్ మఠం క్లర్క్‌గా ఉన్న రవికుమార్ అనే వ్యక్తి తిరుమల పరకామణిలో చోరీకి పాల్పడగా, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది అతడిని పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి 900 అమెరికన్ డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. అయితే, అప్పటి అధికారులు నిందితుడిపై చర్యలు తీసుకోకుండా,లోక్ అదాలత్‌లో రాజీ చేశారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో కూడా రవికుమార్ అనేకసార్లు చోరీలకు పాల్పడి వందల కోట్లు కొట్టేశాడన్న ఆరోపణలు ఉన్నాయని టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి అన్నారు.హైకోర్టు ఆదేశాలు,తదుపరి చర్యలు ఈ లోక్ అదాలత్ తీర్పుపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. కేసును విచారించిన హైకోర్టు,పరకామణి వ్యవహారంపై సీఐడీ విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. నెల రోజుల్లోపు విచారణ జరిపి నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో హైకోర్టు సీఐడీ విచారణకు ఆదేశించడం,మరోవైపు మంత్రి లోకేశ్ సిట్ దర్యాప్తు ప్రకటనతో ఈ కేసులో ఏం జరగబోతోందని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


# బతుకమ్మ పువ్వుతో ఆరోగ్య ప్రయోజనాలెన్నో



బతుకమ్మకు ఉపయోగించే పూవుల్లో అనేక ఆరోగ్య అంశాలు ఇమిడి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి, తంగేడు, గునుగు, బంతి, రుద్రాక్షతోపాటు వివిధ రకాల పువ్వుల్లో ఆరోగ్యానికి మేలుచేసే ఔషధ గుణాలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. పూల నుంచి వచ్చే సువాసనలు, వాటి స్పర్శ ఆరోగ్యాన్ని పెంచుతాయని అంటున్నారు.బతుకమ్మలను చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేయడం ద్వారా.ఆయా పువ్వుల్లోని యాంటీ బ్యాక్టీరియల్‌గుణాలు సహజసిద్ధ క్రిమిసంహారకాలుగా పనిచేస్తాయి.నీటిలోని విష క్రిములను నిర్మూలిస్తాయి.అలా కొత్తనీటితోపాటు వచ్చే కొత్త రోగాల నుంచి కాపాడుకునే పండుగే.బతుకమ్మ.బతుకమ్మ పువ్వుతో ఆరోగ్య ప్రయోజనాలెన్నో..బతుకమ్మ పువ్వుతో ఆరోగ్య ప్రయోజనాలెన్నో. గుమ్మడి, తంగేడు పూలు బతుకమ్మను పేర్చడం గుమ్మడి ఆకులతో మొదలై.. గుమ్మడి పువ్వులోని గౌరమ్మను ప్రతిష్ఠించడంతో పూర్తవుతుంది. పండుగతోపాటే గుమ్మడి తీగ కూడా మొగ్గలు తొడుగుతుంది. ఈ పూలల్లో సహజసిద్ధ "పసుపు గౌరమ్మ కొలువై ఉంటుంది. గుమ్మడి పువ్వు శాస్త్రీయనామం కుకుంబిటాపిప్తోదీనిలో విటమిన్‌ఎ, సి పుష్కలం. వయసు మీద పడ్డాక వచ్చే కాళ్ల నొప్పుల్ని తగ్గిస్తుంది. ప్రొస్టేట్ గ్రంథికి ఎలాంటి హాని కలగకుండా కాపాడుతుంది కూడా.బతుకమ్మలో గుమ్మడి తర్వాత ఎక్కువ ప్రాధాన్యం కలిగిన పువ్వు..తంగేడు. ఇది మన రాష్ట్ర పుష్పం. శాస్త్రీయనామం "కేసియా అరికులేట్టా. దీనిని ఆయుర్వేదంలో విరివిగా వాడుతారు.ఈ పూల కషాయం తాగితే మధుమేహం అదుపులో ఉంటుంది. తంగేడు పూల పొడిని బెల్లంతో కలిపి తీసుకుంటే.. అతిమూత్ర వ్యాధి, నరాల బలహీనత దూరం అవుతాయి.తంగేడుపూల టీ తాగితే.. నెలసరి సమస్యలు తగ్గుముఖం పడుతాయి.కీళ్ల నొప్పులు తగ్గించడంలో,శరీరానికి చల్లదనాన్ని ఇవ్వడంలో తంగేడు సాయపడుతుంది.తంగేడు ఆకులు,పూలను చెరువులు, కుంటల్లో వేయడం వల్ల.కొత్త నీటిలోని బ్యాక్టీరియా చనిపోతుంది.గునుగు పూలు, పట్టుకుచ్చు బతుకమ్మను పేర్చడంలో ఎక్కువగా వాడేవి గునుగు పూలు. ఇవి గడ్డిజాతికి చెందినవి. "సెలోషియ్గా దీని శాస్త్రీయనామం. ఈ మొక్కలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. రక్తపోటును తగ్గించడంలో గునుగు పువ్వు ముందుంటుంది. నోటిలో పుండ్లు, ముక్కులో రక్త స్రావాన్ని తగ్గించడానికి దీనిని వాడుతారు. గునుగు పూలు చర్మంపై గాయాలు, పొక్కులను తగ్గిస్తాయి.దగ్గు,టీబీ, డయేరియాలకు చక్కని ఔషధం. గునుగు గింజలు సహజసిద్ధ రక్తస్రావ నివారిణిగా పనిచేస్తాయి.నేత్ర సంబంధ మందుల తయారీలో వాడుతారు. వీటిని తింటే.. మూత్ర సంబంధ సమస్యలూ తగ్గుతాయి.బతుకమ్మకు చక్కటి అందాన్ని ఇచ్చేవి పట్టుకుచ్చు (సీత జడ) పూలు.దీని శాస్త్రీయ నామం "సిలోసియా అరెగేటియా.ఇది అమరాంథస్ కుటుంబానికి చెందిన మొక్క. పట్టుకుచ్చు పూలలో జలుబు, ఆస్తమాను తగ్గించే ఔషధ గుణాలు ఉంటాయి. వీటి ఆకులు గాయాలు, నోటి పొక్కులను నివారించడంలో సాయపడుతాయి. బతుకమ్మ పువ్వుతో ఆరోగ్య ప్రయోజనాలెన్నో.బతుకమ్మ పువ్వుతో ఆరోగ్య ప్రయోజనాలెన్నో.బంతి పువ్వుబంతి పువ్వు "ఆస్టరేస్తి కుటుంబానికి చెందింది. క్రిసాంథిమమ్ బయాన్కో దీని శాస్త్రీయ నామం.శరీరంలోని వేడిని తగ్గిస్తుంది.కిడ్నీలో రాళ్లనుకరిగించడంలో,చర్మంపై దద్దుర్లను తగ్గించడంలో సాయపడుతుంది.బంతి ఆకులను మెత్తగా చేసి, గాయాలు, పుండ్లపై రాస్తే.త్వరగా మానిపోతాయి.పంటి నొప్పి,చిగుళ్ల వాపు,చిగుళ్ల నుంచి రక్తం కారడం లాంటి సమస్యలను తగ్గిస్తుంది. బంతిపూల రెక్కలను మిరియాలతో కలిపి తీసుకుంటే.మూత్రంలో రక్తం, చీము వంటి సమస్యలను నివారిస్తుంది.

# నవరాత్రి ఉపవాసంలో శక్తినిచ్చే డ్రై ఫ్రూట్స్ స్మూతీ

దేశవ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. తొమ్మిది రాత్రుల పాటు జరిగే ఈ పండుగలో దుర్గాదేవిని శక్తి స్వరూపిణిగా పూజిస్తారు. ఈ రోజుల్లో భక్తులు దేవిని తొమ్మిది రూపాల్లో ఆరాధిస్తారు. పదో రోజున విజయదశమి లేదా దసరా జరుపుకుంటారు. నవరాత్రి సమయంలో చాలా మంది భక్తులు ఉపవాసాలు పాటిస్తారు. కానీ ఆహారం తినకపోవడం వల్ల అలసట, నీరసం కలగడం సహజం. ఈ సమస్యను అధిగమించడానికి, ఉపవాసంలోనూ శక్తివంతంగా ఉండేందుకు పోషకాలు అధికంగా ఉన్న సులభమైన స్మూతీని తయారు చేసుకోవచ్చు. కేవలం ఐదు నిమిషాల్లో ఈ ఆరోగ్యకరమైన స్మూతీ సిద్ధమవుతుం.స్మూతీ ప్రత్యేకతస్మూతీ అనేది పండ్లు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్, పాలు వంటి పదార్థాలతో తయారు చేసే ఆరోగ్యకరమైన పానీయం. ఇది విటమిన్లు, మినరల్స్, ప్రోటీన్‌లతో నిండిన తక్కువ సమయంలో శక్తిని అందించే ఉత్తమ మార్గం. అరటిపండు, పాలకూర, స్ట్రాబెర్రీలు, బాదం పాలు వంటి పదార్థాలతో ఈ స్మూతీ తయారవుతుంది. దీనిలో జీడిపప్పు, బాదం, వాల్‌నట్‌లు, అంజూర పండ్లు, తామర గింజలు, కుంకుమపువ్వు లాంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తినిస్తాయి, అలసట రాకుండా చేస్తాయి.స్మూతీ తయారీ విధానం జీడిపప్పు, బాదం, వాల్‌నట్‌లు, అంజూర పండ్లను రాత్రంతా పాలలో నానబెట్టాలి.



నానబెట్టిన డ్రై ఫ్రూట్స్, తామర గింజలు, కొద్దిగా పాలు, కుంకుమపువ్వును మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి.సహజమైన తీపి కోసం ఖర్జూరాలను జోడించవచ్చు.ఇంకా శక్తివంతంగా ఉండాలనుకుంటే అరటిపండును కలపాలి.ఈ స్మూతీని గ్లాసులో పోసి చల్లగా లేదా ఐస్ క్యూబ్స్ వేసి తాగవచ్చు.ఉపవాసం సమయంలో బలహీనంగా అనిపించినప్పుడు ఈ స్మూతీ తాగితే శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. ఈ నవరాత్రి భక్తితో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.

# బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో బాలకృష్ణ సతీమణి ప్రత్యేక పూజలు

హిందూపురం శాసనసభ్యుడు, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి సోమవారం నగరంలోని ప్రసిద్ధ బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఆమె ఆలయానికి వచ్చి భక్తిపూర్వకంగా పూజలు నిర్వహించారు.ఘన స్వాగతంఆలయానికి చేరుకున్న వసుంధర దేవికి ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయ పద్ధతిలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఆలయ మర్యాదలతో ఆమెను గర్భగుడికి తీసుకెళ్లి దర్శన ఏర్పాట్లు చేశారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లింపు వసుంధర దేవి ఎల్లమ్మ తల్లిని గర్భగుడిలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆమె తరఫున ఆలయ అర్చకులు వైదిక మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు చేశారు.ఈ సందర్భంగా వసుంధర దేవి కొన్నిరోజుల క్రితం చేసిన మొక్కులు చెల్లించుకున్నట్లు సమాచారం.ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాల అందజేత పూజల అనంతరం ఆలయ అర్చకులు వసుంధర దేవికి వేద మంత్రాలచే ఆశీర్వచనాలు అందించారు. అలాగే, అమ్మవారి తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న భక్తులు కూడా వసుంధర దేవిని చూసేందుకు ఆసక్తిని చూపారు.